జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్గొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శుక్రవారం 09 అక్టోబర్ 2026 పేజీలు:16






## బాధితుల పై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు

**భువనగిరి,అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి)**

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల,కిరణ్ కుమార్ రెడ్డి వాయిస్ మార్ఫింగ్ (ఏ ఐ) ద్వారా గొంతు మార్చి )చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబం పై తప్పుగా మాట్లాడినట్లు సృష్టించి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న డిగ్ టీవీ పారడి అనే చానెల్ పై చర్యలు తీసుకోవాలని భువనగిరి ఎస్పీ,ఆకాంష్ యాదవ్ కు కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేయడం జరిగింది.

వివరాలు 2లో

# రైతు పొలాల్లో కరెంట్ కోతల కత్తి!

- పంటలు ఎండుతున్నా.. కాంగ్రెస్ సర్కార్‌కు చలనం లేదా?
- రైతులతో కలిసి ధర్నా.. ప్రభుత్వంపై గాదరి కిశోర్ నిప్పులు








**తుంగతుర్తి,(తిరుమలగిరి), అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):**

వ్యవసాయానికి విద్యుత్ కోతలు విధించడాన్ని నిరసిస్తూ తిరుమలగిరి పట్టణంలో మున్సిపల్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ధర్నాలో రైతుల తో కలిసి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్ పాల్గొని రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఈ సందర్భంగా గాదరి కిశోర్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా మారిందని అన్నారు. ఒకవైపు సాగునీరు అందక, మరోవైపు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తుంగతుర్తి నియోజకవర్గానికి గతంలో కాళేశ్వరం ద్వారా సాగునీరు అందించామని చెప్పినప్పటికీ ప్రస్తుతం ఆ నీరు రైతులకు అందుబాటులో లేకపోవడం బాధాకరమన్నారు.

వివరాలు 2లో






## సేవ్ డెమోక్రసీ ) నినాదంతో నిర్వహించిన

# చలో లోక్ భవన్

## - కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

**భువనగిరి,అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి)**

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఇచ్చిన పిలుపుతో ఈరోజు నెక్లెస్ రోడ్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లోక్ భవన్ వరకు నిర్వహించిన నిరసన ర్యాలీలో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్ రాష్ట్ర మంత్రులు,ఎంపీలు సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే

వివరాలు 2లో

# రాహుల్ ప్రియాంక అరెస్ట్.. మండల కేంద్రంలో బ్లాక్ డే..



**నూతనకల్, అక్టోబర్ 08(ప్రజాజ్యోతి):**

ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద శాంతి యుతంగా నిరసన చేపట్టిన లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఇండియా కూటమి ఎంపీలపై ఢిల్లీ పోలీసులు దాడి చేయటాన్ని నిరసిస్తూ గురువారం మండల కేంద్రలో కాంగ్రెస్ మండల పార్టీ ఆద్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు.. ఈ మేరకు బ్లాక్ డే ప్రకటించి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు..

వివరాలు 2లో

# రైతు పొలాల్లో కరెంట్ కోతల కత్తి!

మొదటిపేజీ తరువాయి

**పొట్ట దశలో పంటలు.. కళ్ల ముందే ఎండుతున్నాయ్!**

ప్రస్తుతం వానాకాలం పంటలు కీలకమైన పొట్ట దశలో ఉన్నాయని, ఈ సమయంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తే పంటలను కాపాడుకునే అవకాశం రైతులకు ఉంటుందని కిశోర్ కుమార్ అన్నారు. విద్యుత్ కోతల కారణంగా బోర్లు, వ్యవసాయ మోటార్లు సక్రమంగా పనిచేయక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.గ్రామాల్లో ఎక్కడ చూసినా ఎండిపోయిన పంట పొలాలు, నెర్రలు వారిన నేలలు, ఆందోళనలో ఉన్న రైతులే కనిపిస్తున్నారని అన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయిన చోట వెంటనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ అధికారులు, ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు.

**'యాదాద్రి విద్యుత్‌ను రైతులకు ఎందుకు ఇవ్వరు?'**

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో పూర్తిస్థాయి విద్యుత్ ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. యాదాద్రి ప్లాంట్‌లో పూర్తి స్థాయి ఉత్పత్తిపై ప్రభుత్వం ఇటీవలే సమీక్ష నిర్వహించి, దసరాలోపు పూర్తిస్థాయిలో ఉత్పత్తి జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే.రైతులకు వ్యవసాయ అవసరాలకు సరిపడా విద్యుత్ అందడం లేదని కిశోర్ కుమార్ ఆరోపించారు. సాగునీరు, విద్యుత్ కొరతతో వ్యవసాయ రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని అన్నారు.

**'రైతుల సమస్యలు పరిష్కరించకపోతే ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటాం'**

రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, పంటలు ఎండిపోకుండా వ్యవసాయానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని గాదరి కిశోర్ కుమార్ డిమాండ్ చేశారు. రైతులకు అండగా బీఆర్ఎస్ పోరాటాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వంపై రాజకీయ విమర్శలు చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేశారు. ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోకపోతే ప్రజాక్షేత్రంలో ప్రజలతో కలిసి ప్రశ్నిస్తామని అన్నారు. రైతుల ఉసురు ప్రభుత్వానికి తగులుతుందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.



# రాహుల్ ప్రియాంక అరెస్ట్.. మండల కేంద్రంలో బ్లాక్ డే..

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి మాట్లాడుతూ.. రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేసి ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడుతున్న మోడీ, అమిత్ షా లను గద్దె దించే వరకు సీఈసీ ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను తొలగించే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు.. 13 కోట్ల నిరుపేదల ఓట్లను తిరిగి చేర్చాలని కోరారు.. సర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ దేశ ప్రజల గొంతుకై నిలబడుతున్నారని, అందుకే కుట్రతో బీజేపీ పోలీసులతో దాడి చేయిస్తుందని దుయ్యబట్టారు.. కేంద్రం చేస్తున్న తప్పులకు మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగం సుధాకర్ రెడ్డి, సర్పంచ్ లు అనంతుల శ్రీనివాస్, శంకర్ నాయక్, గుగులోతు కృష్ణా నాయక్, జటంగి నాగలక్ష్మిగణేష్ యాదవ్, లావుడ్యా సుధాకర్, పసుల అశోక్ యాదవ్, అనంతుల నాగలింగం, నకిరకంటి వెంకన్న, జహంగీర్, ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి, లింగాల రామచంద్రయ్య, చురకంటి చంద్రారెడ్డి, పసుల వెంకన్న, జటంగి గణేష్, నకిరకంటి మధు, వీరబోయిన లింగయ్య, ఇరుగు కిరణ్, మూడ్ శంకర్ నాయక్, దేశపంగు యల్లయ్య, మడ్డి లింగయ్య, బయ్య గంగయ్య, ఏలిమినేటి కృష్ణా ప్రశాంత్, దేశపంగు మురళి, కందుకూరి శ్రీకాంత్, మరికంటి అశోక్, బొల్లేపల్లి సాయి, పొట్టపెంజర శ్రీకాంత్, బత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల పై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు.

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా భువనగిరి మున్సిపల్ ఛైర్పర్స్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పొత్నాక్ ప్రమోద్ కుమార్, మహమ్మద్ అతహర్ మాట్లాడుతూ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక బిఆర్ఎస్ పార్టీ ఫేక్ ఛానల్లు పెట్టి వారి ప్రతిష్టను దిగజార్చే విధంగా తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటు అని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రత్యేకంగా ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని ప్రజా క్షేత్రంలో ఎదుర్కొలేక ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిం చారు.ఇది కేటీఆర్ మరియు బిఆర్ఎస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శ నమని అన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ ఛైర్పర్సన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, పీసీసీ ప్రధానకార్యదర్శి పొత్నాక్ ప్రమోద్ కుమార్, పీసీసీ డెలిగేట్ మెంబెర్ తంగేళ్లపల్లి రవికుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు కుక్కదువ్వ సోమయ్య, బెండెలాల్ రాజ్,షఫీక్ అహ్మద్,తదితరులు పాల్గొన్నారు.

# సేవ్ డెమోక్రసీ ) నినాదంతో నిర్వహించిన చలో లోక్ భవన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

మొదటిపేజీ తరువాయి

కుంభం అనిల్ కుమార్ రెడ్డి తొ పాటు 22వ,23వ వార్డు కౌన్సిలర్లు బర్రె పూజిత జహంగీర్ జాలిగం విగ్నేష్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతు ప్రజా స్వామ్య బద్ధం గా ఎన్నికలు నిర్వహించకుండ సర్ పేరుతో ఓట్లు తొలగించడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.వెంటనే సర్ ను క్యాన్సల్ చేసి,మోడీ అమిత్ శా,సీ ఈ సి గ్యానేష్ కుమార్ ను అరెస్ట్ చేసి జైల్లో వేయాలని డిమాండ్ చేసారు.

# సొంతింటి కలకు సర్కారు భరోసా

## - 33 మందికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు

## - మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే చాంద్ మియా

**గరిడేపల్లి,అక్టోబర్ 08(ప్రజా జ్యోతి):**



పేదల సొంతింటి కలను సాకారం చేయ డమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని గరిడేపల్లి మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే చాంద్ మియా అన్నారు. కీతవారిగూడెం గ్రామం లోని ఎస్సీ కాలనీలో మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు 33 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చాంద్ మియా మాట్లాడు తూ గ్రామంలో మొత్తం 70 కుటుంబా లకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా,తొలివిడతగా 33 మంది లబ్ధిదారులకు పట్టాలు అందజే యడం సంతోషంగా ఉందన్నారు మిగిలిన 37 కుటుంబాలకు కూడా త్వరలో పట్టాలు అందిస్తా మని తెలిపారు.పేదల సంక్షేమ మే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందన్నారు.మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నా రు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గ అభివృద్ధి,పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి జానకమ్మ,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కీత సోమయ్య,ఉప సర్పంచ్ చిత్తలూరు వీరస్వామి, వార్డు సభ్యులు,కాంగ్రెస్ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు, మహిళలు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# టీబి వ్యాధి గ్రస్తులకు పోషకహార కిట్స్ పంపిణి

**భువనగిరి,అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి)**






టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జోష్ టీం ప్రారంభంటీబీ, ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో జోష్ టీంను,యాదాద్రి భువనగిరి జిల్లా అధికారుల సముదా యంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మనోహర్, టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ,డి ఐ ఓ, రామకృష్ణ,ముఖ్య అతిథిగా భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిస్టి,జిల్లా యువజన క్రీడల అధికారి ధనంజనేయులు జడ్పీ సీఈఓ శోభారాణి టీబీ ముక్త్ గ్రామాల సర్పంచులు,అధికారులు జిల్లా,ఎన్‌సీసీ క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు. క్షయ్ మిత్ర పిలుపు మేరకు నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టీబీ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేస్తున్నందుకు యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్ను ముఖ్య అతిథులు శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.జిల్లాలో నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికా హారం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో టీబీ ముక్త్ భారత్ లక్ష్య సాధనకు నవభారత్ యూత్ అసోసియేషన్ తన వంతు సహకారం అందిస్తుందని సరగడ కరుణ్ తెలిపారు. జిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహిం చడంతో పాటు, టీబీ నిర్ధారణ పరీక్షలకు ప్రజలను ప్రోత్సహిస్తూ అవసరమైన అన్ని విధాలుగా సహకరిస్తామని వెల్లడించారు.టీబీ రహిత జిల్లాగా యాదాద్రి భువనగిరిని తీర్చిది ద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అని ఆయన పిలుపు నిచ్చారు.

# "ప్రశ్నిస్తే అరెస్టులా?..

## - రాహుల్ గాంధీ అరెస్ట్ సిగ్గుచేటు- ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాడుతాం..

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలేపాక రామచంద్రు

## - తుంగతుర్తి లో కాంగ్రెస్ నిరసన

**తుంగతుర్తి, అక్టోబర్ 8, (ప్రజా జ్యోతి):**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన ఓటు హక్కును కూడా హరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలేపాక రామచంద్రు ఆరోపించారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్ ఆధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి తెలంగాణ తల్లి చౌరస్తా వరకు గురువారం కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రు మాట్లాడుతూ.... అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును కూడా కాపాడుకోలేని పరిస్థితి రావడం దురదృష్టకరం. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు, ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపుపై రాహుల్ గాంధీ మొదటి నుంచీ ప్రశ్నిస్తున్నారు అని అన్నారు.బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోని ప్రజా సంస్థలను బలోపేతం చేయడం కంటే వాటిని నిర్వీర్యం చేస్తోందని ఆయన విమర్శించారు. పేద విద్యార్థులు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలనుకుంటే పేపర్ లీకేజీలతో వారి భవిష్యత్తును దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్న సమయంలో ఎన్నికల్లో గెలవడానికి ఓటర్లనే తొలగించే పరిస్థితి వస్తే ప్రజాస్వామ్యం ఎక్కడ మిగులుతుంది అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరసన చేస్తుంటే ఆయనను, ఇతర ప్రతిపక్ష నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకోవడం సరైన పద్ధతి కాదన్నారు.అక్టోబర్ 6న ఢిల్లీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా పలువురు ప్రతిపక్ష నేతలను పోలీసులు అదుపులోకి తీసుకోవడం పట్ల మండిపడ్డారు.ఇది కేవలం ఒక పార్టీకి సంబంధించిన సమస్య కాదు. ఓటు హక్కు, రాజ్యాంగం, ప్రజాస్వామ్య సంస్థల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత. మేధావులు, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు ఈ అంశాలపై ఆలోచించి ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలి అని పోలేపాక రామచంద్రు పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ గంగరాజు యాదవ్ ,సర్పంచుల ఫోరం అధ్యక్షులు బికోజి, ఎస్సీ సెల్ అధ్యక్షులు శంకర్,దాసరి శ్రీను,కొండ రాజు, కొండ పరశురాం, గ్రంథాలయం డైరెక్టర్ లు వెంకటేష్ నేత, సైజాన్,శ్రీశైలం,తూము లింగయ్య, భాష బోయిన వెంకన్న, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా రాణించాలి : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్

**తుంగతుర్తి, అక్టోబర్ 8,(ప్రజా జ్యోతి):**

నిరుద్యోగ యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా రాణించాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు తడకమళ్ళ రవికుమార్ ఇటీవల ఏర్పాటు చేసిన రాయల్ చైనీస్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ఆయన సందర్శించి మాట్లాడారు. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పడుతూనే ప్రత్యామ్నాయంగా వివిధ వ్యాపారాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు గుండగాని రాములు గౌడ్, కేతిరెడ్డి గోపాల్ రెడ్డి, తునికి సాయిలు గౌడ్, గుండగాని దుర్గయ్య, కొండగడుపుల నాగయ్య, కరుణాకర్, గొపగాని రమేష్ గునిగంటి సంతోష్, ఉప్పుల నాగమల్లు, బొజ్జ సాయి కిరణ్ మల్లికార్జున్, మల్లేష్, మధు, సాయి, గోపి, రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఎండిపోతున్న వరి పంటను కాపాడాలి

**మునగాల అక్టోబర్08 (ప్రజా జ్యోతి):**



రైతులు వేసిన పంటలను కాపాడుకోవడానికి సరిపడా కరెంటు ఇచ్చి ఎండిపోతున్న వరి పంట పొలాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ మునగాల మండలం పరిధిలోని నరసింహులు గూడెం గ్రామ రైతు సంఘం ఆధ్వర్యంలో రేపాల సబ్ స్టేషన్ ముట్టడించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రైతు సంఘం నాయకులు బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ ఎల్ నీ నో ప్రభావంతో వర్షాలు కురవక రైతులు ఒక పక్క ఇబ్బందులు పడుతుంటే మరో పక్క బోరు బావుల ద్వారానైనా పంట పొలాలను కాపాడుకోవడం కోసం రైతులు చేస్తున్న ప్రయత్నానికి ప్రభుత్వం సరిపడ కరెంట్ ఇవ్వక రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటూ పాలన చేస్తున్న ముఖ్యమంత్రి రైతాంగానికి సరిపడా కరెంటు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రేపాల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో రైతాంగానికి లోఓల్టేజ్ కరెంట్ వల్ల కోతలు విధించి రైతుల బోరు మోటార్లు కాలిపోవడం జరుగుతుందన్నారు. అనధికార విద్యుత్ కోతల వలన రైతులు పొలాల వద్దనే పడిగాపూలు కాయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. పంట పొలాలలోకి కూలి పనులకు వెళ్లిన వారికి సైతం కరెంటు కోతల వలన త్రాగడానికి నీరు దొరకడంలేదన్నారు. లోఓల్టేజ్ సమస్య ఇలాగే కొనసాగితే రైతుల పంటలు ఎండిపోయి అప్పుల ఊబిలోకి కూరుకుపోయి రైతాంగం ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవతీసుకొని రేపాల సబ్స్టేషన్లో పరిధిలోని గ్రామాల రైతాంగానికి లో వోల్టేజ్ సమస్యను పరిష్కారం చేసి కరెంటు సరిపడా ఇచ్చి పంట పొలాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మొగిలిచెర్ల సీతారాములు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బొంత స్వరూప, విజయలక్ష్మి, కొండారెడ్డి, వార్డు మెంబర్లు రమేష్, శివరాజు,ఖాసింఅలీ, నాగరాజు, రవీందర్ రెడ్డి, సోమయ్య, బ్రహ్మం, వేణుగోపాలరెడ్డి, రాజశేఖరరెడ్డి, ప్రభాకర్ రెడ్డి,రాంబాబు, మదార్,తదితర రైతులు పాల్గొన్నారు.

## ఆధునిక సాగుపై అవగాహన.. కిసాన్ మేళా - ఏవో ప్రీతమ్ కుమార్

**గరిడేపల్లి,అక్టోబర్ 08(ప్రజా జ్యోతి):**



రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించ దంతో పాటు,వ్యవసాయంలో నూతన సాంకేతికతను అందిపు చ్చుకునేలా ప్రోత్సహించేందుకు కిసాన్ మేళా2026 నిర్వహిస్తు న్నట్లు మండల వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్ తెలిపారు. శుక్రవారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం నందు ఉదయం 10 గంట లకు కిసాన్ మేళా నిర్వహిం చనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేళాలో వ్యవసాయ యాంత్రీక రణ పరికరాలు,ప్రభుత్వ సబ్సిడీ పథకాలు,పంట వైవిధ్యీకరణ, ఉద్యాన పంటలు,పశుపోషణ, ఆధునిక సాగు విధానాలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు తెలుసుకునేలా నిపుణులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమా లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతులు సంప్రదాయ సాగు విధా నాలతో పాటు తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడులు సాధించే ఆధునిక పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ రాయితీలు,ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవాలని కోరారు. మండలంలోని రైతులం దరూ కిసాన్ మేళాకు పెద్ద సంఖ్యలో హాజరై నిపుణుల సూచనలు,సలహాలు తెలుసు కుని తమ పంటల సాగులో వాటిని ఆచరణలో పెట్టాలని ఏవో ప్రీతమ్ కుమార్ కోరారు.

## రేపటి నుంచి పండుగకు ప్రత్యేక బస్సులు నల్లగొండ డిపో మేనేజర్ మేరీ లావణ్య

**నల్లగొండ అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

దసరా పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల రద్దీకి అను గుణంగా నల్లగొండ డిపో నుంచి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు డిపో మేనేజర్ మేరీ లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆమె మాట్లాడుతూ ఈ ప్రత్యేక సర్వీసులు ఈ నెల 10 నుంచి 21వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయన్నారు. హైదరాబాద్ లోని దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్ ప్రాంతాల నుంచి నల్లగొండ కు , నల్లగొండ, నకిరేకల్ నుంచి హైదరాబాద్ కు వెళ్లే ప్రయాణికుల కోసం ఈ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు. అలాగే నల్లగొండ నుంచి శ్రీశైలం వెళ్లే బస్సుకు ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని సురక్షితంగా ప్రయాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిపో అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్ పాల్గొన్నారు.






## గొర్రెల మందల వద్దకు పశు వైద్యులు రావాలి వినతి పత్రం అందజేస్తున్న రాజు

**ఆలేరు అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గొర్రెలు మేకల మందల వద్దకు వచ్చి ఉచిత వైద్య సేవలు అందించాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు సంబంధిత అధికారికి వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ దివాలకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి అవసరమైన అన్ని రకాల మందులు ఉచితంగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు నాగయ్య కోశాధికారి కనకయ్య మహేష్ అంజయ్య ప్రసాద్ రాములు ముకుందం ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి

శుక్రవారం 09 అక్టోబర్ 2026

# ఉనికి కోసమే బిఆర్ఎస్ ధర్నా

## - పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారు?

## - అధికారంలోకి వచ్చి ఐదు నెలల్లో మేమేం చేశామో చూపిస్తాం!

**ఆలేరు అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)**





యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కార్యాలయం ముందు మంగళవారం బి ఆర్ ఎస్ నాయకులు, కౌన్సిలర్లు చేసిన ధర్నా కేవలం ఉనికి కోసమేనని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ అన్నారు.ఈ మేరకు మున్సిపల్ కార్యాలయం ఆవరణలో బుధవారం వారు మీడియా సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ పదేళ్లు టిఆర్ఎస్ ప్రభుత్వం చేయని అభివృద్ధి మూడేళ్ల కాంగ్రెస్ సర్కార్,ఐదేళ్లు తాము మున్సిపాలిటీలో అధికారంలోకి ఎంత అభివృద్ధి చేశాము చూపిస్తాం రండి అని సవాలు చేశారు.అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జనగాం ఉపేందర్రెడ్డి, వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు,మండల పార్టీ అధ్యక్షుడు అశోక్, టౌన్ అధ్యక్షుడు సాగర్ రెడ్డి,కౌన్సిలర్లు సరిత శ్రీకాంత్, నీరజ సిద్ధులు, నాయకులు తాళ్లపల్లి మహేష్, సందుల సురేష్, గాజుల ఆంజనేయులు, గాదె సోమిరెడ్డి, కూల నరసింహులు, బండ వీర మల్లయ్య, మల్లేశు, కుమార్ సలీం గౌసు కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## రాహుల్ ప్రియాంక గాంధీ లపై పోలీసుల చర్యలకు నిరసన

**ఆలేరు అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)**

ఓటర్ల జాబితా సవరణ ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత తదితర అంశాలపై కాంగ్రెస్ పార్టీ అయ్యాన్ డిఐఏ కూటమి నేతలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రియాంక గాంధీ రాహుల్ గాంధీ ప్రతిపక్ష ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనపై బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, ఆలేరు పిఎసిఎస్ చైర్మన్ జనగాం ఉపేందర్రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, పట్టణ మండల అధ్యక్షులు సాగర్ రెడ్డి ,అశోక్, కౌన్సిలర్ లు మల్లెల సరిత శ్రీకాంత్, జట్ట నీరజ సిద్ధులు, పిఎసిఎస్ డైరెక్టర్ మోహన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సందుల సురేష్, దూసరి మురళి ,సలీం, కూల నర్సింలు, మహేష్ ,రాజశేఖర్, గౌస్ ,సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల ను ఉన్నత స్థితి కి తీసుకెళ్లడమే తమ లక్ష్యం

### కరెస్పాండంట్ సింగణబోయిన మల్లేశం

**భువనగిరి,అక్టోబర్ 8(ప్రజాజ్యోతి)**

భువనగిరి పట్టణం లోని సంధ్య,పారా మెడికల్ కళాశాల,విద్యార్థుల స్వాగతోత్సవ కార్యక్రమం,ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కళాశాల కరెస్పాండెంట్,సింగన బోయిన మల్లేశం హాజరయ్యారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ గోధ సంపత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్తు ఉంటుందని కోర్సుల యొక్క విలువను తెలియజేస్తూ విద్యార్థులు కష్టపడి కాకుండ ఇష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాల్లో స్థిర పడాలని అన్నారు. సమాజం లో ఇతర పేద విద్యార్థుల కు మరియు ప్రజలకు తమ సహకారాన్ని అందించాలని కోరారు అలాగే.ఈ కార్యక్రమంలో సాయి రాఘవేంద్ర ప్రిన్సిపల్ నల్గొండ వెంకటరాజు గాజుల వెంకటేశం అనూష నాన్సీ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీపై పోలీసుల చర్యను నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన

**మల్లేపల్లి, అక్టోబర్ 08,(ప్రజాజ్యోతి):**

బీజేపీ ఓటు చోరీకి పాల్పడుతోందంటూ పోరాటం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ, శ్రీమతి ప్రియాంక గాంధీ వాద్రా, ఇతర ఎంపీలు, సీనియర్ నాయకులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు.ఏఐసీసీ, ఐవైసీ, టీపీసీసీ పిలుపు మేరకు, ఎమ్మెల్యే నెన్నావత్ బాలునాయక్ సూచనతో మల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక అతిథి విద్యాబోధకుల నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ (బాలురు) పోచంపల్లి, జడ్పీహెచ్ఎస్ జూలూరు పీఎం శ్రీ పాఠశాలల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు ఐదు నెలలపాటు బోధించేందుకు ప్రత్యేక అతిథి విద్యాబోధకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి ప్రభాకర్ తెలిపారు.స్పెషల్ బీఈడీ లేదా బీఈడీలో స్పెషల్ ఎడ్యుకేషన్ చేసిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 9వ తేదీలోపు సంబంధిత పీఎం శ్రీ పాఠశాలల్లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

# నల్లగొండ జిల్లాకు కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా కల్పించాలి

## - సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 08,(ప్రజాజ్యోతి):**

నల్లగొండ జిల్లాకు కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా హాజరైన వీరారెడ్డి మాట్లాడారు. శ్రీశైలం జలాశయం నుంచి నీటిని లిఫ్ట్ చేసి పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాకు 1.5 టీఎంసీలు, నల్లగొండ జిల్లాకు 0.5 టీఎంసీల నీటిని అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాన్ని గతంలో నల్లగొండ ఎమ్మెల్యే రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. నల్లగొండ జిల్లాకు 0.5 టీఎంసీల నీటిని తరలించేందుకు ప్రభుత్వం జీఓ నంబర్ 10, తేదీ 22-01-2025 ద్వారా అనుమతులు మంజూరు చేసి, టెండర్లు పిలిచి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ పథకం పూర్తయితే సుమారు 3.60 లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని, ముఖ్యంగా దేవరకొండ, మునుగోడు, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లోని అనేక ప్రాంతాలకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. డిండి ఎత్తిపోతల పథకానికి ఏదులపాడు నుంచి రావాల్సిన 30 టీఎంసీల నీటిలో మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు అధికంగా కేటాయించి, దేవరకొండ ప్రాంతానికి కేవలం 2 టీఎంసీలకే పరిమితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని వీరారెడ్డి ఆరోపించారు. నల్లగొండ జిల్లా నీటి హక్కుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్బీసీ) సొరంగం, డిండి ఎత్తిపోతల పథకాల నిర్మాణాలకు



ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. నల్లగొండ జిల్లా ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రాజెక్టులను పూర్తి చేసి, సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పనులు ఆశించిన వేగంతో ముందుకు సాగడం లేదని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భూసేకరణ, కాలువల నిర్మాణం తదితర ప్రక్రియలను వేగవంతం చేయడంతో పాటు నీటి సరఫరాపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా 440 మీటర్ల నుంచి 436.70 మీటర్ల స్థాయికి నీటిని తరలించే ప్రతిపాదిత పనులను వేగవంతం చేసి, సంబంధిత కాలువలు, పైపులైన్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాకు కేటాయించిన 0.5 టీఎంసీల నీటిని పూర్తిస్థాయిలో అందించడంతో పాటు పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సీపీఎం తరఫున ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నల్లా వెంకటయ్య, కంభంపాటి శంకర్, బుడిగ వెంకటేష్, రామావత్ లక్ష్మణ్ నాయక్, అంజయ్య, రాములు, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు

**దేవరకొండ, అక్టోబర్ 08, (ప్రజా జ్యోతి) :**

ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతలో అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హౌసింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం తన నివాసంలో హౌసింగ్ అధికారులతో ఇళ్ల ఎంపిక, నిర్మాణ పురోగతి, నిధుల విడుదలపై సమీక్ష నిర్వహించారు. గుడిసెలు, పూరి గుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని సూచించారు. అర్హులకు అన్యాయం జరగకుండా, అనర్హులకు అవకాశం లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలన్నారు. ఇళ్ల నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు సకాలంలో నిధులు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు.



## కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అల్లి మల్లేష్ యాదవ్

**నల్లగొండ అక్టోబర్ 8 (ప్రజాశక్తి ప్రతినిధి)**



కేతేపల్లి మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన అల్లి మల్లేష్ యాదవ్‌ను కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే వేముల వీరేశంకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజాసేవలో జయవీర్ రెడ్డి యువతకు స్ఫూర్తిప్రదాత

## - ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్స్

## - ఓయూలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**హాలియా,అక్టోబర్8(ప్రజా జ్యోతి)**

ప్రజాసేవే పరమావధిగా శ్రమిస్తూ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి నేటి యువతకు స్ఫూర్తిప్రదాతగా నిలిచారని ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్లు కొనియాడారు. గురువారం ఉస్మానియా యూనివర్సిటీలో వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జయవీర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రీసెర్చ్ స్కాలర్లు డాక్టర్ పేర్ల బాలు,డాక్టర్ పాల్వాయి విజయ్, మామిడాల రవికుమార్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు కేక్ కట్ చేసి, ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రీసెర్చ్ స్కాలర్లు,విద్యార్థి నాయకులు మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే యువ నాయకుడు జయవీర్ రెడ్డి అని పేర్కొన్నారు. వారి సమర్థవంతమైన నాయకత్వంలో నియోజకవర్గం వేగంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. భవిష్యత్తులో ప్రజల నిండైన ఆశీస్సులతో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, రాష్ట్ర రాజకీయాలకు



దిక్సూచిగా మారాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొన్నం ముత్యం గౌడ్,బహుజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు పి. నగేష్,డాక్టర్ జనగామ సంతోష్, డాక్టర్ దూడపాక సురేష్,డాక్టర్ కొల్లూరి వెంకట్,నాయకులు సిద్దూ గణేష్,ప్రభాకర్,శ్రవణ్, నాగరాజు,మహేష్,అశోక్, కురుమయ్య,కిరణ్ పలు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

### సబ్ ఇన్వెక్టర్ కుమారస్వామి యాదవ్

**ఆలేరు అక్టోబర్ 8(ప్రజా జ్యోతి)**

రాత్రి వేళలో వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అతివేగం మద్యం సేవించి వాహనాలు నడపవద్దు అని మోట కొండూరు సబ్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి యాదవ్ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ప్రయాణికులకు వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ ముత్తిరెడ్డిగూడెం శివారులో కాటేపల్లి వద్ద బుధవారం జరిగిన ఘటన నేపథ్యంలో ప్రమాద స్థలాన్ని పరిశీలించి ఈ సందర్భంగా మాట్లాడుతూ బైకుపై ఇద్దరికీ మించి ప్రయాణించవద్దు అని రోడ్డుపై ఎదురెదురుగా వచ్చే వాహనాలను గమనించి నడపాలని ప్రమాదంలో అతివేగమే ప్రధాన కారణమని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ రహదారిపై తరచు ప్రమాదాలు జరుగుతున్నందున హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహనదారులు ప్రయాణికులు తదితరులు ఉన్నారు.





## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత బూట్లు, సాక్సుల పంపిణీ

**రామన్నపేట, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రైసింగ్ లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా బూట్లు, సాక్స్ లను ప్రాథమిక పాఠశాల వెల్లంకిలో గ్రామ సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్, ఏఏపీసీ చైర్ పర్సన్ పులగం సులోచన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల పిల్లల అభివృద్ధి కొరకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇడెం స్వరూప ట్రస్ట్ చైర్మన్ ఇడెం శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు ఇట్టె సోమిరెడ్డి, ఉయ్యాల బిక్షమయ్య, దూదిగామ సువర్ణ, మందుగుల వెంకటయ్య, కొసనం మాధవి తదితరులు పాల్గొన్నారు.





## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**హాలియా,అక్టోబర్8(ప్రజా జ్యోతి)**

చిన్నారుల శారీరక,మానసిక ఎదుగుదలకు పోషక విలువలతో కూడిన సమతుల ఆహారం అత్యంత ఆవశ్యకమని నాయుడుపాలెం గ్రామ సర్పంచ్ కందుల మదన్ మోహన్ రెడ్డి అన్నారు. అనుముల మండల పరిధిలోని నాయుడుపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గురువారం "పోషణ్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు ఆరోగ్యకరమైన ఎదుగుదలపైనే ఆధారపడి ఉంటుందని, అందుకోసం తల్లిదండ్రులు ఆకుకూరలు,కూరగాయలు, పండ్లు,చిరుధాన్యాలతో కూడిన పోషకాహారాన్ని పిల్లలకు అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా తేజావత్ మహేష్ - లక్ష్మి దంపతుల బాబుకు ప్రజాప్రతినిధులు,నిర్వాహకుల సమక్షంలో అన్నప్రాసన మహోత్సవాన్ని ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దండిగల జయమ్మ,వార్డు సభ్యులు మేఘావత్ మంగ్యా నాయక్, మాజీ ఎంపీటీసీ సర్దార్ నాయక్, అంగన్‌వాడీ టీచర్ నాగమల్లిక, ఆశా వర్కర్ నాగమ్మ,కవిత గ్రామ మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.



## గౌస్ ఈ పాక్ సంధల్ కార్యక్రమానికి 25,000 విరాళం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్

**దేవరకొండ, అక్టోబర్ 08, (ప్రజా జ్యోతి) :**

డిండి మండల కేంద్రంలో నిర్వహించబోయే గౌస్ ఈ పాక్ సంధల్ కార్యక్రమానికి బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకుడు వడ్త్య రమేష్ ₹25,000 ,ఇరవై ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని విరాళంగా అందజేశారు. ఈ మేరకు ఆయన విరాళం మొత్తాన్ని సంధల్ ఉత్సవ కమిటీ సభ్యులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా వడ్త్య రమేష్ మాట్లాడుతూ.. సమాజంలో అన్ని వర్గాల పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తుందని, ఈ సంధల్ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజక వర్గం మైనార్టీ కమిటీ అధ్యక్షుడు ఎంఎ ఖలీమ్, గౌరవాధ్యక్షుడు ఎస్కే ఉమర్, జనరల్ సెక్రెటరీ ఎండి షబ్బీర్, ఎండి ఖయ్యూమ్, జహంగీర్ బాబా, అలాగే బిఆర్ఎస్ డిండి మండల మైనార్టీ నాయకులు పీర్ మహమ్మద్, మహమ్మద్ బాసిత్, హుస్సేనీ తదితరులు పాల్గొన్నారు.



## చట్టాలపై అవగాహనతోనే సమాజంలో మార్పు

**- అంకిరెడ్డిగూడెం, దేవలమ్మ నాగారంలో న్యాయ అవగాహన సదస్సు**

**- బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థపై ఉమ్మడి పోరాటం చేయాలి**

**- అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్స్ గంధం నాగరాజు, ఎస్.సాయి శ్రీనివాసు**

**చౌటుప్పల్, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)**



ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకున్నప్పుడే నేరరహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్స్ గంధం నాగరాజు, ఎస్.సాయి శ్రీనివాసులు అన్నారు. చౌటుప్పల్ మండలంలోని అంకిరెడ్డిగూడెం, దేవలమ్మ నాగారం గ్రామాలలో గురువారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్స్ గంధం



నాగరాజు, ఎస్.సాయి శ్రీనివాసు లు మాట్లాడుతూ... సమాజంలో నిరుపేదలకు న్యాయ సేవా సంస్థలు అందిస్తున్న ఉచిత న్యాయ సేవలను వివరించారు. ముఖ్యంగా చిన్నారుల ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం గ్రామస్థులంతా ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత చెడు అలవాట్లకు, మత్తుపదార్థాలకు బానిసకాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులతో పాటు బాధ్యతలను గుర్తుచేస్తూ... ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, చట్టాలు, సెక్షన్లపై ప్రజలకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ చంద్రశేఖర్, అంకిరెడ్డిగూడెం సర్పంచ్ సుర్వి మల్లేష్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి గంగాపురం పాండుగౌడ్, పారా లీగల్ వాలంటీర్ ఎండీ గౌస్, జూనియర్ అసిస్టెంట్ జే. పెంటయ్య, పాలకవర్గ సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు, యువకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# చిట్యాలలో కాంగ్రెస్ నిరసన

**చిట్యాల అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి)**

రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా చిట్యాలలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎద్దులపురి కృష్ణ ఆధ్వర్యంలో గురువారం ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. రాహుల్ గాంధీ అరెస్టు దుర్మార్గమని, ఎన్నికల కమిషన్ ను అడ్డుపెట్టుకుని ఓట్లు తొలగిస్తున్నారని నాయకులు ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్ వైస్ చైర్మన్ గుండెబోయిన లక్ష్మి సైదులు సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కాటం వెంకన్న, వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగుమారెడ్డి, కౌన్సిలర్లు నాగిళ్ల సుధాకర్ నూనె యాదమ్మ లింగయ్య, బొబ్బలి సందీప రామ్ రెడ్డి కుక్కల మోహన్ ఏర్పుల పరమేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మి నరసింహ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాటి నరసింహారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రెమడాల యాదయ్య ఎస్కే కరీం తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సర్పంచ్ మెరుగు సత్తయ్య అనిత

**నార్కట్ పల్లి, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని**

చిన్ననారాయణపురం గ్రామంలో ఒక్క క్షయ (టీబీ) కేసు కూడా లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టినందుకు గాను నల్గొండ జిల్లా, నార్కట్పల్లి మండలం చిన్ననారాయణపురం గ్రామ సర్పంచ్ మెరుగు అనిత సత్తయ్య నల్గొండ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రత్యేక అవార్డు మరియు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక సభలో కలెక్టర్ మరియు ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు సర్పంచ్ సేవలను అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, "గ్రామంలో క్షయ వ్యాధి నిర్మూలనకు పంచాయతీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు ప్రజల భాగస్వామ్యం ఎంతో ఉంది. ప్రణాళికాబద్ధంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం, వ్యాధి లక్షణాలు ఉన్నవారిని త్వరగా గుర్తించి చికిత్స అందించడం వల్లే గ్రామాన్ని టీబీ రహితంగా మార్చగలిగాం. ఈ పురస్కారం గ్రామ ప్రజలందరికీ దక్కిన గౌరవం" అని తెలిపారు. క్షయ వ్యాధి రహిత గ్రామంగా తీర్చిదిద్దడంలో కృషి చేసిన సర్పంచ్‌కు గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు అభినందనలు తెలియజేశారు.



# టీబీ రహిత గ్రామంగా బోయగుబ్బ గుర్తింపు

**చిట్యాల అక్టోబర్ 08(ప్రజా జ్యోతి);**

చిట్యాల మండలం బోయగుబ్బ గ్రామ పంచాయతీ టీబీ రహిత గ్రామంగా ప్రభుత్వ గుర్తింపు పొందింది. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ రేగులగడ్డ స్వామి అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తల సహకారంతోనే టీబీ రహిత గ్రామంగా తీర్చిదిద్దడం సాధ్యమైందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహనతో ఉండి గ్రామాన్ని ఇదే విధంగా ఆరోగ్యకరంగా ఉంచేందుకు కృషి చేయాలని కోరారు.



# రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి: కూనూరు సంజయ్ దాస్ గౌడ్

**చిట్యాల అక్టోబర్ 08(ప్రజా జ్యోతి):**



ఎల్ నినో సాకుతో బియ్యానికి కృత్రిమ కొరత సృష్టిస్తున్న మిల్లర్లు, వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కునూరు సంజయ్ దాస్ అన్నారు. ఈ విషయంపై ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా బియ్యం ధరలు అమాంతం పెరిగి సామాన్యులు కొనలేని పరిస్థితి ఏర్పడిందని, కొంతమంది మిల్లర్లు, దళారులు కలిసి కొరత ఉన్నట్లు భ్రమ కల్పించి ధరలు పెంచి దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా నిల్వ చేస్తున్న వారిపై విజిలెన్స్, పౌర సరఫరాల శాఖ అధికారులు దాడులు చేసి ప్రభుత్వం జోక్యం చేసుకుని ధరలను నియంత్రించి సామాన్యులకు న్యాయమైన ధరకు బియ్యం అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల చేరువే లక్ష్యం

**- పీఏసీఎస్ చైర్మన్ కళ్లెం రాఘవరెడ్డి**

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్**

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి):**



మండలంలోని శివరెడ్డిగూడెం, ఇంద్రియాల,కప్రయపల్లి గ్రామాల్లో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, జూలూరు పీఏసీఎస్ చైర్మన్ కళ్లెం రాఘవరెడ్డి, సర్పంచులు స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల చేరువే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సుధాకర్ రావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మేకల రమేష్ గౌడ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నరసింహారెడ్డి, సర్పంచులు బొక్క మల్లారెడ్డి, దిరావత్ వెంకటేష్ నాయక్, రాగిరి నర్మదా సత్యనారాయణ, ఉప సర్పంచులు చిలకల సంతోష్ యాదవ్, మార్గం వెంకటేష్, రేవల్లి అశోక్, సత్యనారాయణ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు వరాల రామచంద్రరెడ్డి, పావిరాల లింగమ్మ, మాజీ ఉప సర్పంచ్ పడాల సతీష్ చారి, ఉడతల సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు పానుగంటి లింగస్వామి, మేకల రామకృష్ణారెడ్డి, బద్దం రాజేశ్వర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల మన్ననలు పొందాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08(ప్రజా జ్యోతి):**

వినియోగదారులకు నమ్మకమైన సేవలను అందించి వారి మన్ననలను పొందాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని చర్చి కాంపౌండ్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ జీఎమ్ ప్యాబ్రిక్స్ షోరూమ్ ను ఆమె ప్రారంభించి మాట్లాడారు.నాణ్యమైన వస్త్రాలను వినియోగదారుల కు అందించి వ్యాపారంలో మరింతగా అభివృద్ధి చెందాలని అన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తమ షోరూమ్ నందు వివిధ కంపెనీలకు చెందిన బ్రాండెడ్ క్లాత్స్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.వివిధ రకాల ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు తమ సేవలను వినియోగించుకొని ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చిలుముల సునీల్ రెడ్డి , నాగుల వాసు, తహెర్ మున్నీర్,మాజీ కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్ , రేణుబాబు,రాచకొండ శ్రీనివాస్, గందూరి శంకర్, చిలుముల సైదిరెడ్డి, జూలకంటి నాగరాజు, నిర్వాహకులు గిరీష్, సురేష్ ,శ్రీనివాస్ , సాయి సంతోష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# బొబ్బల అలివేలు కు నివాళులర్పించిన చిరుమర్తి లింగయ్య

**చిట్యాల అక్టోబర్ 08(ప్రజా జ్యోతి);**

చిట్యాల మున్సిపల్ 2వ వార్డుకు చెందిన బి.ఎన్.రెడ్డి గార్డెన్స్ ఓనర్ బొబ్బల బుచ్చిరెడ్డి భార్య బొబ్బల అలివేలు గురువారము మరణించారు.ఆమె పార్థివదేహానికి మాజీ నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు ఎస్కే షబానా అజీముద్దీన్,నిమ్మనగోటి శ్రీనివాస్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు జమాన్ల శ్రీనివాస్ రెడ్డి,బొబ్బల శివశంకర్ రెడ్డి, ఆగు అశోక్ యాదవ్,బొలుగూరి సైదులు,నలవత్ కృష్ణ నాయక్, చెరుకు బాలు,తోటకూర అనిల్, రాగుల శివ,యం డి గౌస్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఆగు సత్యనారాయణ

## - కార్యదర్శిగా రేఖ వెంకన్న





**రామన్నపేట అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం జనంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా ఆగు సత్యనారాయణ యాదవ్ ప్రధాన కార్యదర్శిగా రేఖ వెంకన్న యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా సంగిశెట్టి సుదర్శన్, ఉపాధ్యక్షులుగా మారుసాని నర్సింహ, వంగాల మారయ్య, నక్క ప్రవీణ్, చొప్పరి సైదులు, కోశాధికారిగా చలమల శ్రీనివాస్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా బట్టు నరసింహ, వరికుప్పల వెంకటయ్య, పండుగ నగేష్, అక్కినపల్లి ఉదయ్, పోషబోయిన పాపయ్య, మేడ పైన వెంకటేశ్వర్లు, అక్కినపల్లి నరసింహ, కైరం కొండ సాయి, తంగడిపల్లి శ్రీను, మైల నవీన్ లను ఎన్నుకున్నారు. మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు చలమల్ల లింగారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పున్న జగన్మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి,జినుకల ప్రభాకర్, పూస బాలకిషన్, గుత్త నర్సిరెడ్డి, ఎండి అక్రమ్,సర్పంచ్ బండ సరోజ అంజిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ నక్క యాదయ్య, బండ దామోదర్ రెడ్డి, పల్లపు రాములు, బైరు రమేష్,బండ సంతోష్ రెడ్డి, వంగాల చంద్రయ్య,రేఖ సైదులు, వంగాల గోపాల్, పబ్బు వెంకటేష్, బొంత పాండు,అక్కెనపల్లి మల్లేష్, వరికుప్పల వెంకటయ్య, చొప్పరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దుతాం

## - కలెక్టర్ బి.చంద్రశేఖర్





**చిట్యాల అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి);**

వచ్చే ఏడాది చివరి నాటికి నల్గొండ జిల్లాను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు, ఈ ఏడాది మరో 50 శాతం గ్రామాలను టీబీ రహితంగా ప్రకటించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్సీసీ, మై భారత్ వాలంటీర్లు సమన్వయంతో పనిచేయాలని కోరారు, కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్ లో జిల్లా క్షయ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి ఆయన పాల్గొన్నారు, టీబీ బ్యాక్టీరియా ద్వారా వ్యాపిస్తుందని, ప్రస్తుతం 23 పీహెచ్‌సీల్లో నిర్ధారణ పరీక్షలు, నకిరేకల్, మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్, మర్రిగూడ, నార్కెట్‌పల్లిలలో చికిత్స సేవలు అందుబాటులో ఉన్నాయని, ముందస్తు గుర్తింపుతో పూర్తిగా నయం చేయవచ్చని, బాధితులు 6 నెలల పాటు క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు, టీబీ గుర్తింపు కోసం ఏఐ ఆధారిత సాంకేతికత, మొబైల్ పరీక్షా పరికరాలు, స్మార్ట్ ఫోన్ యాప్ ద్వారా స్థానిక భాషలో అవగాహన కల్పిస్తున్నామని, నర్సింగ్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చి గ్రామాల్లో వినియోగించుకోవాలని, ఆరోగ్య సర్వేలను టీబీ నిర్మూలనతో అనుసంధానం చేయాలని, సర్పంచులు గ్రామసభలో టీబీని ఎజెండాగా పెట్టాలని ఆదేశించారు, ఇప్పటికే 126 గ్రామాలను టీబీ రహితంగా ప్రకటించామని, రిచ్ ఫౌండేషన్ సీఎస్ఆర్ కింద రూ.11 లక్షల పరికరాలు అందించిందని, బాధితులకు నెలకు రూ.1000 పోషణ భత్యం ఇస్తున్నామని తెలిపారు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ, మందులతో టీబీకి భయపడాల్సిన అవసరం లేదని, అందరూ కలిసి జిల్లాను టీబీ రహితంగా చేయాలని కోరారు, అనంతరం 126 గ్రామాల సర్పంచులకు సర్టిఫికెట్లు అందజేశారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డీఎంహెచ్ఓ రాహుల్, టీబీ అధికారి రవిప్రసాద్, డిపిఓ తరుణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐకేఎస్ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలి

## - చౌటుప్పల్‌లో రైతు సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశం

## - తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్

**చౌటుప్పల్, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)**

నల్లగొండలో నవంబర్ 15 నుంచి 18 వరకు నిర్వహించనున్న అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36వ అఖిల భారత మహాసభలను, అలాగే నవంబర్ 15న తలపెట్టిన లక్ష మంది రైతులతో కూడిన మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ పిలుపునిచ్చారు.గురువారం చౌటుప్పల్ పట్టణంలోని కందాల రంగారెడ్డి భవన్‌లో తెలంగాణ రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అధ్యక్షతన జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తీగల సాగర్ మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని చాటేలా, కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టేలా ఈ మహాసభలు జరగనున్నాయని తెలిపారు. విదేశాలతో వాణిజ్య ఒప్పందాలు, ఎఫ్‌సీఐ నిల్వలను కార్పొరేట్లకు కట్టబెట్టడం వల్ల రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎరువుల ధరలు తగ్గించాలని, రైతులకు రుణ విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. మహాసభల విజయవంతంకోసం గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి, ఎండీ జహంగీర్, జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, చీరిక అలివేలు, కోట రామచంద్రారెడ్డి, దోడ యాదిరెడ్డి, గన్నేబోయిన విజయభాస్కర్, చేరిక సంజీవరెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, సురకంటి శ్రీనివాసరెడ్డి, రేకల శ్రీశైలం, ఆకుల ధర్మయ్య, పొట్ట శ్రీను, గూడూరు బుచ్చిరెడ్డి, కొమ్ము మల్లేశం, మొగిలిపాక గోపాల్, బొమ్మగాని శంకరయ్య, చింతల రజిత, బోయపల్లి పుష్పలత, నారి వెంకటేశం, బద్దం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




# చిట్యాల సర్కారీ బడిలో కిట్ల పంపిణీ

**చిట్యాల అక్టోబర్ 08(ప్రజా జ్యోతి);**

చిట్యాల: పట్టణ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ ఉచిత యూనిఫాం, షూస్, బెల్టులను పురపాలక చైర్పర్సన్ పందిరి గీతా రమేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థులకు పాఠ్య, నోటు పుస్తకాలతో పాటు యూనిఫాం కిట్ అందిస్తోందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. పాఠశాలలో 173 మంది విద్యార్థులకు తరగతి గదుల కొరత ఉందని, తరగతి గదుల మంజూరుకు ప్రభుత్వ విప్ వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, ప్రధానోపాధ్యాయుడు కంచరకుంట్ల సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ కుక్కల లత రాజేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పలువురికి నివాళులర్పించిన కాటం వెంకన్న

**చిట్యాల అక్టోబర్ 08(ప్రజా జ్యోతి);**

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన మాలేగాం వయసు 70 సంవత్సరాలు మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకన్న. అదే గ్రామానికి చెందిన ఓర్సు వెంకన్న అలియాస్ బద్రి వయసు 52 సంవత్సరాలు అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాటం వెంకన్న. వారి వెంట ఉప సర్పంచ్ ఓర్సు సైదులు, తెలుసూరి నరసింహ, కురు యాదయ్య, గంటల రవీందర్ రెడ్డి, ఏర్పుల నరసింహ, సాగర్ల నాగరాజు, తోటకూరి బాలమల్లు, బైరగోని బిక్షం తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

**చిట్యాల అక్టోబర్ 8 ప్రజా జ్యోతి**

కాంగ్రెస్ ప్రభుత్వం మాహిళా సంఘాల బలోపేతం కోసం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మహిళా సంఘాల ద్వారా కుట్టించిన స్కూల్ యూనిఫామ్ లను వెలిమినేడు గ్రామంలోని పాఠశాలలో సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి, ఉప సర్పంచ్ అంతటి స్వప్న సత్తయ్య గౌడ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అరుణ, ప్రైమరీ స్కూల్ హెచ్.ఎం శ్రీనివాస్, విబికే లు ఆరూరి కలమ్మ, మహంకాళి వనజ, చింత కిందిసుమతి, ఉంగరాల సుభాష్, సంఘ బంధం అధ్యక్షురాలు కొంపెల్లి మానస, ఉపాధ్యక్షులు ఏనుగు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.





# సమాచారం పొరుడిహక్కు..కచ్చితంగా ఇవ్వాలి..!

## - రిటైర్డ్ తహసిల్దార్ రామలింగం

## ఆర్టిఐ చట్టంపై ఆర్డీఓ కార్యాలయంలో అవగాహన సదస్సు

**మిర్యాలగూడ, అక్టోబర్ 08,(ప్రజాజ్యోతి):**

సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు కోరిన పౌరుడికి సంబంధిత అధికారులుసమాచారం గాని, తగు సమాధానం గాని తప్పనిసరిగా ఇవ్వాలని రిటైర్డ్ తహసీల్దార్,అతిథి వక్త రామలింగం అన్నారు. సమాచార హక్కు చట్టంపై మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయంలో రెవిన్యూ సబ్ డివిజన్ లోని తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఆర్ఐ, మినిస్టీరియల్ సిబ్బంది తదితర అధికారులకు నిర్వహించిన అవగాహన, చైతన్య కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం -2025 భారత పౌరుడికి కల్పించిన హక్కు అని సంక్షిప్తంగా వివరించారు. దరఖాస్తు దారుడు కోరిన సమాచారం లేకుంటే లేదని అయినా, సమాచారం ఇస్తే కొంతవరకు తృప్తి చెందే అవకాశం ఉంటుందన్నారు. సమాచారం ఇచ్చే గడువు వరకు దరఖాస్తు దారుడిని తిప్పుకుంటే సమాచార హక్కు కమీషనర్ ను ఆశ్రయించే అవకాశాలుంటాయని ఆయన అన్నారు. అధికారులు దరఖాస్తుదారుడితో మర్యాదగా ఉండాలని ఆయన అన్నారు. సమావేశంలో డివిజన్ సమాచార హక్కు అప్పీలేట్ అధికారి అయిన ఆర్డిఒ ఎస్.రమణారెడ్డి, డిఎఒ జె.శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఓటర్ల హక్కులను కాలరాస్తే ఊరుకోం...

## - హాలియాలో రోడ్డెక్కిన కాంగ్రెస్ శ్రేణులు

## - ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్

## - ఈసీ 'సర్' ప్రక్రియకు నిరసనగా భారీ ధర్నా

**హాలియా,అక్టోబర్8(ప్రజా జ్యోతి)**

ప్రజల రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును కాలరాసేలా ప్రవర్తిస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ హాలియా పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు గురువారం పెద్ద ఎత్తున రోడ్డెక్కరు.కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న 'సర్'ప్రక్రియ వైఖరిని నిరసిస్తూ హాలియా, పట్టణంలో ప్రధాన రహదారిపై భారీ ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ పేరిట సాగిస్తున్న 'సర్' ప్రక్రియ వల్ల సామాన్య ప్రజలు, పేదలు,వృద్ధులు,కార్మికులు గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఓటు హక్కు అనేది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, ఈ క్లిష్టమైన ప్రక్రియల వల్ల ఏ ఒక్క అర్హుడైన ఓటరు కూడా తన ఓటును కోల్పోకూడదని స్పష్టం చేశారు.ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం ప్రజా భాగస్వామ్యం పూర్తిస్థాయిలో ఉండాలని డిమాండ్ చేశారు. ఓటర్లకు సరైన సమాచారం అందిస్తూ,వారి అభ్యంతరాలు వినతులను వెంటనే పరిష్కరించాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం,ఎన్నికల సంఘం తమ ధోరణిని మార్చుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా



'సర్' ప్రక్రియలో స్పష్టమైన మార్గదర్శకాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రావుల శ్రీనివాస్ యాదవ్,మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ కుందూరు వెంకట్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్,వెంపటి శ్రీనివాస్,చెరుపల్లి ముత్యాలు, మజాహర్ మోహినిద్దీన్, బొంగరాల యేసు రాజు, దేపావత్ ప్రసాద్ నాయక్, చిట్టిపోలు కరుణాసాగర్, మహమ్మద్ రంజిత్,ఎండి రషీద్, కుకుడాల ఆంజనేయులు, కొమ్మనబోయిన చంద్రశేఖర్, తక్కెళ్ళపల్లి సైదులు,నామని సుధాకర్, పాంపాటి శ్రీనివాస్, కోట నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధోరాసిక్ సర్జరీ తో సంక్లిష్టమైన ఛాతీ వ్యాధులకు చికిత్స మినిమల్లీ ఇన్వాసివ్, రోబోట్ సహాయంతో సులభంగా, నొప్పి లేని సర్జరీలు

## - సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ ధోరాసిక్ సర్జన్ డాక్టర్ రోహన్ రెడ్డి

**మిర్యాలగూడ,అక్టోబర్ 08, (ప్రజాజ్యోతి):**

గుండెను మినహాయించి చాతిలో వచ్చే ఇతర వ్యాధులకు ఆధునిక రోబోటిక్ సిస్టంతో సులభతరమైన తేలికైన చికిత్స విధానమే థోరాసిక్ సర్జరీ అని సోమాజిగూడ యశోద హాస్పిటల్ కు ప్రముఖ థోరాసిక్ సర్జన్ డాక్టర్ రోహన్ రెడ్డి అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని స్వాగత్ గ్రాండ్ హోటల్లో గురువారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఊపిరితిత్తులు, అన్నవాహిక,ఛాతీ మధ్య భాగం డయాఫ్రమ్,ఛాతీ గోడకు వచ్చే వ్యాధులను గుర్తించి చికిత్స చేయడానికి సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ అత్యాధునిక విధానాలతో మినిమల్లీ ఇన్వాసివ్, రోబోట్ సహాయంతో సర్జరీల ద్వారా మెరుగైన వైద్యం అందిస్తున్నామని డాక్టర్ రోహన్ రెడ్డి తెలిపారు.ఊపిరితిత్తుల క్యాన్సర్, అన్నవాహిక క్యాన్సర్, ఛాతీలో కణితులు వంటి వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెరుగుతుందన్నారు. వ్యాధిని త్వరగా గుర్తించడం వల్ల, పేషెంట్లకు మరింత సురక్షితమైన ఆపరేషన్లకు సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.ఖచ్చితమైన చికిత్స లభించడమే కాకుండా, పేషెంట్లు త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఇంటికి వెళుతున్నారన్నారు.థొరాసిక్ సర్జరీ అంటే గుండెనుమినహాయించి, ఛాతీలో వచ్చే ఇతర వ్యాధులకు చేసే ప్రత్యేకమైన ఆపరేషన్ అని, కొన్ని క్లిష్టమైన సమస్యలకు ఛాతీని పూర్తిగా తెరిచి చేసే ఓపెన్ సర్జరీ కాకుండా, సరైన ప్రస్తుతం ఆధునిక పద్ధతులుఅందుబాటులోకి వచ్చాయని, వీడియో కెమెరా, రోబోట్ సహాయంతో చేసే సర్జరీ వంటి పద్ధతుల ద్వారా కేవలం ఒక చిన్న రంధ్రం, కోతతో ఆపరేషన్లు చేస్తున్నామన్నారు.ఈ పద్ధతి వలన రోగులకుసర్జరీ కోత,నొప్పి చాలా




తక్కువగాఉంటాయన్నారు. ఆసుపత్రిలో ఎక్కువ రోజులు ఉండాల్సిన అవసరం ఉండదన్నారు. రోగులు చాలా త్వరగా కోలుకొని తమ పనులు తాము చేసుకోగలుగుతారన్నారు. గత పదేళ్లలో ఛాతీ సర్జరీల్లో ఎన్నో మార్పులు వచ్చాయని, ఈరోజుల్లో చిన్న కోతతో రోబోట్ సహాయంతో ఆపరేషన్లు చేస్తున్నా మన్నారు. సంక్లిష్టమైన సమస్యలకు కూడా శరీరానికి పెద్దగా ఇబ్బంది కలగకుండా, కచ్చితంగా చికిత్స చేయగలుగుతున్నామని వివరించారు. వ్యాధిని ముందుగానే గుర్తించడం, ఆధునిక సర్జరీ నైపుణ్యాలు, అన్ని విభాగాల వైద్యులు కలిసి క్యాన్సర్‌కు వైద్యం చేయడం వల్ల రోగులకు అత్యుత్తమ చికిత్స అందుతుందన్నారు. మెరుగైన వైద్య సేవలు సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ లో అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యశోదా ఆసుపత్రి సీనియర్ మేనేజర్ ఉమేష్, అసిస్టెంట్ మేనేజర్ రాంప్రకాష్ లు పాల్గొన్నారు.

# చిట్యాల మున్సిపల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్గా శివ

**చిట్యాల అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)**

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పున్న కైలాస్ నేత చిట్యాల మున్సిపల్ కమిటీని ప్రకటించారు. పట్టణ అధ్యక్షుడు ఎద్దులపురి కృష్ణతో సంప్రదించి నూతన కమిటీని ఏర్పాటు చేస్తూ బుధవారం ఉత్తర్వులు ఇచ్చారు. పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్గా జయారపు శివ, ఉపాధ్యక్షుడిగా చొల్లేటి శ్రీకాంత్, కడారి దేవేందర్, జనరల్ సెక్రటరీలుగా గంగాపురం లింగస్వామి, దాసరి వెంకన్న, వరకాంతం నరేందర్ రెడ్డి, చిరబోయిన మల్లేశ్ నియమితులయ్యారు.



# బైక్‌పై నుంచి జారిన బ్యాగు.. టెన్త్ మెమో గల్లంతు

**నడిగూడెం, అక్టోబర్ 8, ప్రజా జ్యోతి:**

కరివిరాల గ్రామానికి చెందిన బెజవాడ సత్యనారాయణ టెన్త్ క్లాస్ మెమో, ఇతర ధ్రువపత్రాలు గల్లంతయ్యాయి. నడిగూడెంకరివిరాల ప్రధాన రహదారిలో బైక్‌పై వెళ్తుండగా బ్యాగు జారిపోయింది. రహదారి వెంట వెతికినా ఆచూకీ లభించలేదు. మెమో, ధ్రువపత్రాలు లభించిన వారు 73373 13001కు సమాచారం ఇవ్వాలని సత్యనారాయణ కోరారు.

# విజ్ఞాన్స్ అధ్యాపకుడికి పీహెచ్‌డీ పట్టా

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి):**

మండలం దేశ్‌ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఈఈఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కణితి అశోక్ కుమార్ ఎన్ఐటీ వరంగల్ నుంచి పీహెచ్‌డీ పట్టా సాధించారు. 'ఇంప్రూవ్డ్ ఎల్ఈడీ పవర్ డ్రైవర్స్ ఫర్ ఎనర్జీ ఎఫిషియెంట్ లైటింగ్ సిస్టమ్స్' అంశంపై ఆయన పరిశోధన చేశారు.ఈ సందర్భంగా విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ, అధునాతన సాంకేతికతపై పరిశోధన చేసి పీహెచ్‌డీ సాధించడం అభినందనీయమన్నారు. ఇలాంటి పరిశోధనలు విద్యుత్ వినియోగాన్ని, కార్బన్ ఉద్గారాలను తగ్గించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. డాక్టర్ అశోక్ కుమార్‌ను యూనివర్సిటీ అడ్వైజర్ డాక్టర్ పూనం మాలకొండయ్య, డైరెక్టర్ డాక్టర్ ఎస్. అనిల్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.



# నిత్యావసరాల ధరలకు అడ్డుకట్ట వేయాలి

## - ధరల మంటల్లో సామాన్యుడు విలవిలలాడుతుంటే

## ప్రభుత్వం చోద్యం చూస్తోంది. రవీంద్ర కుమార్

**దేవరకొండ, అక్టోబర్ 08,(ప్రజా జ్యోతి) :**

నిత్యావసరాల ధరలు రోజురోజుకూ పెరుగుతూ సామాన్యుడి కుటుంబ బడ్జెట్‌ను ఛిన్నాభిన్నం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ప్రజలపై ధరల భారం పెరుగుతుంటే ధరలకు అడ్డుకట్ట వేయాల్సిన ప్రభుత్వం ప్రేక్షక పాత్రకే పరిమితమవుతోందని ఆయన విమర్శించారు.గురువారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆదాయం పెరగడం లేదు.. కానీ నిత్యావసరాల ధరలు మాత్రం ప్రతిరోజూ పెరుగుతున్నాయి. సామాన్యుడి జేబుకు చిల్లులు పడుతున్నా ప్రభుత్వానికి చలనం లేకపోవడం దారుణం అని అన్నారు.సన్నబియ్యం ధరలు కొద్ది నెలల్లోనే గణనీయంగా పెరగడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రికార్డు స్థాయిలో పంట ఉత్పత్తి సాధించామని ప్రభుత్వం చెబుతోంది. ఉత్పత్తి పెరిగినప్పుడు ధరలు తగ్గాలి. కానీ అందుకు విరుద్ధంగా బియ్యం ధరలు ఎందుకు పెరుగుతున్నాయో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి. అని ప్రశ్నించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం పథకం, మార్కెట్‌లో పెరుగుతున్న సన్నబియ్యం ధరల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రభుత్వం సమీక్షించాలని కోరారు. ప్రభుత్వ పథకాలు కాగితాలపై విజయవంతం కావడం కాదు.. వాటి ప్రయోజనం సామాన్యుడి వంటింటికి చేరినప్పుడే నిజమైన విజయం అని అన్నారు.రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కకపోవడం, అదే పంటను వినియోగదారుడు అధిక ధరకు కొనాల్సి రావడం వెనుక ఉన్న వ్యవస్థను ప్రభుత్వం లోతుగా పరిశీలించాలని డిమాండ్ చేశారు. రైతుకు గిట్టుబాటు ధర లేదు.. వినియోగదారుడికి అందుబాటు ధర లేదు.. మరి ఈ ధరల వ్యత్యాసం వల్ల లాభపడుతున్నది ఎవరు. అని ఆయన ప్రశ్నించారు.బియ్యంతో పాటు ఉల్లి, వెల్లుల్లి, పప్పులు, వంటనూనెల ధరలు కూడా పెరగడంతో సామాన్య కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. వంటింటి ఖర్చు పెరిగితే అది కేవలం ఒక కుటుంబ సమస్య కాదు.. ప్రతి సామాన్యుడి జీవన వ్యయంపై పడే ప్రభావం. ప్రభుత్వం ఈ విషయాన్ని అత్యంత తీవ్రంగా పరిగణించాలి అని అన్నారు.బ్లాక్ మార్కెట్, అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత, అధిక మార్జిన్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. ప్రజల జేబులు ఖాళీ అవుతున్న సమయంలో ప్రభుత్వం మౌనంగా ఉండటం సమర్థనీయం కాదు. ధరల నియంత్రణలో ప్రభుత్వం తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలి. అని అన్నారు.నిత్యావసరాల ధరలపై రోజువారీ పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేసి, అవసరమైన చోట మార్కెట్‌లో తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో చర్యలు తీసుకుని రైతుకు గిట్టుబాటు ధర, వినియోగదారుడికి అందుబాటు ధర కల్పించే విధంగా సమగ్ర విధానం రూపొందించాలని రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు.



## ఆసక్తి గల భవన యజమానులు సంప్రదించాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట పరిసర ప్రాంతాల్లో రెసిడెన్షియల్ బాలికల కళాశాలను నిర్వహించుటకు 50 గదులు, కిచెన్, డైనింగ్ హాల్ తో పాటు 40 బాత్ రూమ్స్, టాయిలెట్లు కలిగి ఉన్న ఆసక్తి గల భవన యజమానులు తమను సంప్రదించాలని తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థలుజోన్ ఫిఫ్త్ జోనల్ ఆఫీసర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆఫీస్ పని వేళల్లో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్య సెల్ నెంబర్ 70327 10190 లో సంప్రదించవచ్చని తెలిపారు.

## టిబి రహిత గ్రామంగా మాటూరు

**ఆలేరు అక్టోబర్ 8(ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూరు గ్రామం టిబి రహిత గ్రామంగా మాటూరు ఎంపికైంది. ఈ సందర్భంగా గ్రామ ప్రశంస పత్రం సిల్వర్ మోడల్ గ్రామ సర్పంచ్ జన్నే సిద్ధులు, పంచాయతీ కార్యదర్శి నందల సాయికుమార్, అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి, అంద జేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



## ఐలు జాతీయ అధ్యక్షుడు బికాష్ రంజన్ భట్టాచార్య నివాసంపై దాడిని తీవ్రంగా ఖండించండి

### - రామన్నపేట కోర్టు ఆవరణలో నిరసనమామిడి వెంకటరెడ్డి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు

**రామన్నపేట అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)**



ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ( ఏ ఐ ఎల్ యు) జాతీయ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది బికాష్ రంజన్ భట్టాచార్య గారి కోల్‌కతాలోని నివాసంపై ఈరోజు తెల్లవారుజామున దుండగులు దాడి చేసి, కిటికీ అద్దాలను పగులగొట్టి, సీసీటీవీ కెమెరాను ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ రామన్నపేటలో న్యాయవాదులను నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం మామిడి వెంకటరెడ్డి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ప్రధాన ఎన్నికల కమిషనర్ ( సి ఈ సి) నిరంకుశ చర్యలకు, ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతున్న భట్టాచార్యను భయభ్రాంతులకు గురిచేసేందుకే ఈ దాడి జరిగిందని అన్నారు.బీజేపీఆర్ఎస్ఎస్ మద్దతు ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న దుండగుల ఈ చర్యను ఖండిస్తూ, దాడికి పాల్పడిన వారిని, ప్రేరేపించిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.పశ్చిమ బెంగాల్‌లోని వివిధ కోర్టుల వద్ద న్యాయవాదులపై జరుగుతున్న వరుస దాడులు న్యాయవాద వృత్తి స్వాతంత్ర్యానికి, ప్రజాస్వామ్య హక్కులకు తీవ్ర ముప్పుగా పరిణమించాయని ఆందోళన వ్యక్తం చేసింది.దాడులపై నిష్పాక్షిక విచారణ జరిపి, బాధ్యులను శిక్షించాలని, న్యాయవాదులకు తగిన భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఐలు కమిటీలు, న్యాయవాదులు నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చింది.ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య జిల్లా కమిటీ సభ్యులు యాదాసు యాదయ్య, ఎండి ఖయ్యూం, గడ్డం నరసింహా, రమేష్, తాటిపాముల కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం

రామన్నపేట అక్టోబర్ 08(ప్రజా జ్యోతి)



ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా కోరుతూ నిరసన కార్యక్రమానికి వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలో సుభాష్ సెంటర్ వద్ద ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్న జగన్మోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బిక్షం రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ పూస బాలకిషన్, అబ్రహం కుమార్, గుత్తా నర్సిరెడ్డి, , వనం చంద్రశేఖర్, ఎండీ అక్రమ్, అంజిరెడ్డి, ఎండీ నాసర్, శంబాల వెంకన్న, కోట సుధాకర్, బొడ్డు సురేందర్‌రావు, అయ్యాడపు నర్సిరెడ్డి, లింగారెడ్డి, ఇనాయత్ బేగ్, జానీ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రస్మా మండల నూతన కమిటి ఎన్నిక

రామన్నపేట అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)

ట్రస్మా ( తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్) రామన్నపేట మండల నూతన కమిటిని గురువారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు పాలకుర్ల వెంకటేశం సమక్షంలో జరిగిన సమావేశంలో మండల కమిటీ గౌరవ సలహాదారుగా తిరుగుల మల్లికార్జున్ ( వివేకానంద స్కూల్), గౌరవాధ్యక్షుడు గా గంగుల నరేందర్ రెడ్డి ( క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్), కమిటి ప్రెసిడెంట్ గా జె ఎస్ మార్టిన్ ( మదర్ థెరీసా స్కూల్), వర్కింగ్ ప్రెసిడెంట్ గా కనకాచారి ( చైతన్య విద్యాలయం, ఇంద్రపాలనగరం), ప్రధాన కార్యదర్శి గా నకిరేకంటి నాగరాజు ( నాగార్జున స్కూల్), కోశాధికారిగా కె. శ్రీధర్ ( పల్లవి స్కూల్) ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీని శాలువాలతో, పూల మాలలతో సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు, జిల్లా గౌరవ అధ్యక్షుడు మెరుగు మధు, జిల్లా నాయకులు మిర్యాల దుర్గా ప్రసాద్, కాసుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# ఇన్‌చార్జి ఈవోగా కూన్‌రెడ్డి కొండారెడ్డి

చింతలపాలెం, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):

చింతలపాలెం మండలంలోని పలు దేవాలయాల ఇన్‌చార్జి ఈవోగా కూన్‌రెడ్డి కొండారెడ్డి గురువారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. దేవాదాయ శాఖ కమిషనర్, హైదరాబాద్ వారి ఉత్తర్వుల మేరకు ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. రేబల్లె, చింత్రియాల, వెల్లటూరు, అడ్లూరు గ్రామాల్లోని శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ శారదా చంద్రమౌళీశ్వర స్వామి, శ్రీ వేణుగోపాల స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి, శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానాల బాధ్యతలను గతంలో ఈవోగా పనిచేసిన ఎంపీ లక్ష్మణరావు నుంచి కూన్‌రెడ్డి కొండారెడ్డి ఇన్చార్జి ఈవో గా బాధ్యతలు స్వీకరించారు.



# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## పెండింగ్ జీతాలు చెల్లించాలి

## అక్రమ తొలగింపులు ఆపాలి

దేవరకొండ, అక్టోబర్ 08, (ప్రజా జ్యోతి) :

దేవరకొండ నియోజకవర్గంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో పదేళ్లుగా విధులు నిర్వహిస్తున్న సఫాయి, మల్టీపర్పస్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి దేవరకొండ నియోజకవర్గ కమిటీ డిమాండ్ చేసింది. గత 4 నుంచి 10 నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని, నోటీసులు లేకుండా చేపడుతున్న అక్రమ తొలగింపులను నిలిపివేయాలని, కార్మికులపై సర్పంచులు, అధికారుల వేధింపులను అరికట్టాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్డీఓ స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని యూనియన్ నాయకులు కోరారు.




# తెలంగాణ జర్నలిస్టుల జేపీసి జిల్లా ఉపాధ్యక్షుడిగా నడిగోటి కృష్ణ నియామకం

## ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్

రామన్నపేట అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)



తెలంగాణ జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ (టిజెజెఏసి) యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడిగా రామన్నపేట మండలం జనంపల్లి గ్రామానికి చెందిన ప్రజాసాక్షి దినపత్రిక విలేఖరి నడిగోటి కృష్ణ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు తొగరి కరుణాకర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేసినట్టు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బుంగ చాందిని ఒక ప్రకటనలో తెలియజేశారు. నూతనంగా నియమితులైన నడిగోటి కృష్ణ తక్షణమే బాధ్యతలు చేపట్టి జేఏసీ నియమ నిబంధనలను పాటిస్తూ క్రమశిక్షణతో పని చేయాలని సంస్థ చేపట్టే కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు, సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆశయాలకు అనుగుణంగా యూనియన్లు, క్లబ్బు, అసోసియేషన్లు అన్ని వర్గాల జర్నలిస్టు మిత్రులను కలుపుకొని నిరంతరాయంగా కృషి చేస్తూ జేఏసీ ఆశయాలు నెరవేరేవరకు నాకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తిస్తూ నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన జర్నలిస్ట్ మిత్రులకి ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ అగ్ర నేతల అరెస్టును ఖండిస్తూ...!

## ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ భారీ నిరసన ర్యాలీ

**మిర్యాలగూడ, అక్టోబర్ 08,(ప్రజాజ్యోతి):**

ఢిల్లీలో నిర్వహించిన "సేవ్ డెమోక్రసీ ఓట్ బచావో దేశ్ బచావో" కార్యక్రమంలో భాగంగా, సర్ ప్రక్రియలో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్ర నేతలు ప్రియాంక, మల్లికార్జున కర్గే లను అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ గురువారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ),కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణం లో భారీ నిరసన ర్యాలీవీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు.మోడీ సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన





తెలియజేస్తున్న ప్రతిపక్ష నాయకుడిని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజల ఓటు హక్కు అత్యంత కీలకమని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్ష పాతత్వం ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువ లను, ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ధీరావత్ స్కైలాబ్ నాయక్,డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, గుడిపాటి నవీన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోడి రెక్క ఇంద్ర కుమార్,మోయిజ్, నూకల వేణుగోపాల్ రెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజన నాయకులు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రజల నీటి కష్టాలపై ప్రత్యేక దృష్టి..

## సొంత నిధులతో బోర్ల ఏర్పాటు

**చండూరు అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):-**

చండూరు గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సొంత నిధులతో బోర్లు వేయించేందుకు ముందుకు వస్తు వేసవిలోనూ, ఇతర సమయాల్లోనూ నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపశమనం కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రయత్నం ఉపయోగ పడనుంది.గ్రామాల్లో తాగునీటి సమస్య కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, అవసరమైన ప్రాంతాల్లో బోర్లు ఏర్పాటు చేయడం ద్వారా నీటి వసతిని మెరుగుపరచవచ్చు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, రైతులు నీటి కోసం పడుతున్న ఇబ్బందులు తగ్గే అవకాశం ఉంది.ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చేపట్టే ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడతాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ మేకల సాగర్ రెడ్డి ఎఫ్ ఎస్ సి ఎస్ బ్యాంక్ డైరెక్టర్ కట్ట బిక్ష గుండమల్ల నరసింహ పంగ రామకృష్ణ మెరుగు అంజయ్య వార్డ్ మెంబర్ కట్ట సైదులు గంటెకంపు అశోక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# రైతులకు శాస్త్రీయ వంగడాల పంపిణీ

## బొమ్మాయిపల్లిలో సీఎస్ఐఆర్‌సీసీఎంబీ శాస్త్రవేత్తల సమావేశం

**భువనగిరి అక్టోబర్ 08(ప్రజా జ్యోతి న్యూస్):**

సీఎస్ఐఆర్‌సీసీఎంబీ ఆధ్వర్యంలో బొమ్మాయిపల్లిలో రైతులు, శాస్త్రవేత్తల సమావేశం నిర్వహించారు. వాతావరణ మార్పులను తట్టుకునే అధిక దిగుబడి పంట రకాలపై రైతులకు అవగాహన కల్పించారు. సీఎస్ఐఆర్‌సీసీఎంబీ, ఐసీఏఆర్ఐఐఆర్ఆర్ సంయుక్తంగా అభివృద్ధి చేసిన






వరి వంగడాల ప్రయోజనాలను శాస్త్రవేత్తలు వివరించారు.అనంతరం 150 మందికి పైగా రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేశారు. రైతుల సాగు సమస్యలు, అవసరాలపై శాస్త్రవేత్తలు చర్చించారు. సుస్థిర, వాతావరణ అనుకూల వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు సూచించారు. కార్యక్రమంలో సీఎస్ఐఆర్‌సీసీఎంబీ డైరెక్టర్ డాక్టర్ వినయ్ కె. నందికూరి, జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి, ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# కలెక్టర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ చేతుల మీదుగా టీబీ ముక్త భారత్ సర్టిఫికెట్ అందుకున్న తిరుమలగిరి సర్పంచ్

**పి ఏ పల్లి, అక్టోబర్ 08, (ప్రజా జ్యోతి) :**

టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పీ ఏ పల్లి మండలం తిరుమలగిరి గ్రామ సర్పంచ్ బెల్లీ కృష్ణ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీబీ నివారణ, ముందస్తు పరీక్షలు, సకాలంలో చికిత్సపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు.టీబీ నిర్మూలనకు చేపడుతున్న కార్యక్రమాల్లో భాగస్వామ్యమైనందుకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ చేతుల మీదుగా బెల్లీ కృష్ణ ఆంజనేయులు సర్టిఫికెట్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా టీబీ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని



ఆయన కోరారు.కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లాను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం..

## - జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

## - ఈ ఏడాది మరో 50 శాతం గ్రామాలను టీబీ రహితంగా తీర్చిదిద్దాలి..









**నల్గొండ అక్టోబర్ 8,(ప్రజా జ్యోతి):**

వచ్చే ఏడాది చివరి నాటికి నల్గొండ జిల్లాను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఈ ఏడాది మరో 50 శాతం గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా ప్రకటించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్‌సీసీ, మై భారత్ స్వచ్ఛంద సేవకులు కలిసి పనిచేయాలని సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో జిల్లా క్షయ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. టీబీని ముందుగానే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. జిల్లాలోని 23 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని, నకిరేకల్, మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్, మర్రిగూడ, నార్కెట్‌పల్లి తదితర ప్రాంతాల్లో చికిత్సా సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. టీబీ మందులను మధ్యలో నిలిపివేయకుండా వైద్యుల సూచన మేరకు కనీసం ఆరు నెలలు క్రమం తప్పకుండా వినియోగించాలని సూచించారు. కృత్రిమ మేధ ఆధారిత పరీక్షా పరికరాలను విస్తృతంగా వినియోగించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఆరోగ్య సర్వేలను టీబీ నిర్మూలన కార్యక్రమంతో అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలో 126 గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా ప్రకటించామని, మరో 50 శాతం గ్రామాలను ఈ ఏడాది టీబీ రహితంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ అన్నారు. టీబీ బాధితులకు నెలకు రూ. 1,000 పోషకాహార సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. రిచ్ ఫౌండేషన్ సీఎస్ఆర్ కింద సుమారు రూ. 11 లక్షల విలువైన టీబీ నిర్ధారణ పరికరాలను అందించిందని వెల్లడించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ఆధునిక వైద్యం, సాంకేతికత అందుబాటులో ఉన్నందున టీబీపై భయపడాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం 126 టీబీ రహిత గ్రామాల సర్పంచులకు కలెక్టర్, ఎమ్మెల్సీ సర్టిఫికెట్లు అందజేశారు.

# ఉరివేసుకుని యువకుడు మృతి

**వలిగొండ అక్టోబర్ 08(ప్రజా జ్యోతి న్యూస్):**

మండలంలోని ఏదుల్లగూడెం గ్రామ శివారులో జంగిటి కర్ణాకర్ (25) గురువారం ఉరివేసుకుని మృతి చెందాడు. గ్రామానికి చెందిన నోముల రామచంద్ర వ్యవసాయ పొలంలోని వేప చెట్టుకు ఉరివేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కర్ణాకర్ కొంతకాలంగా మద్యానికి అలవాటుపడి తరచూ మద్యం సేవించేవాడని, మద్యం విషయంలో కుటుంబ సభ్యులు మందలించేవారని అతడి తండ్రి బిక్షపతి పోలీసులకు తెలిపారు. రెండు రోజుల క్రితం మద్యం కోసం డబ్బులు అడగగా ఇవ్వకపోవడంతో సెల్‌ఫోన్ అమ్మి మద్యం సేవించినట్లు చెప్పారు. అనంతరం కొత్త సెల్‌ఫోన్ కోసం డబ్బులు అడగగా కుటుంబ సభ్యులు ఇవ్వలేమని చెప్పడంతో మనస్తాపానికి గురై ఈ ఘటనకు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తండ్రి ఫిర్యాదు మేరకు వలిగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



# ఉచిత పోలీస్ శిక్షణకు దరఖాస్తుల గడువు పొడిగింపు..

## - 09వ తేదీ వరకు దరఖాస్తులకు అవకాశం..

## - నల్గొండ, యాదాద్రి జిల్లాల నుంచి 100 మంది అభ్యర్థుల ఎంపిక..

## - ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి బి.శశికళ

**నల్గొండ అక్టోబర్ 8,(ప్రజా జ్యోతి):**

ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్‌లో పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్, పోలీస్ కానిస్టేబుల్ ప్రాథమిక పరీక్షలకు ఉచిత వసతి శిక్షణ అందించనున్నట్లు ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి బి.శశికళ తెలిపారు. అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు దరఖాస్తుల గడువును ఈ నెల 9వ తేదీ వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. నల్గొండ, యాదాద్రి-భువనగిరి జిల్లాలకు చెందిన మొత్తం 100 మంది అభ్యర్థులను ఎంపిక చేసి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డిగ్రీ లేదా పీజీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. డిగ్రీలో సాధించిన మార్కులు, రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తామని తెలిపారు. అభ్యర్థులు నల్గొండలోని గాయత్రినగర్ కాలనీలో శ్రీ సాయి భారతి డిగ్రీ కళాశాల రెండో అంతస్తులో ఉన్న తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులుసమర్పించవచ్చన్నారు. దరఖాస్తుతో పాటు పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, బదిలీ ధ్రువపత్రం, కులం, ఆదాయం, నివాస ధ్రువపత్రాలతో పాటు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు సమర్పించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమం అక్టోబర్ 12 నుంచి డిసెంబర్ 20వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. వివరాలకు 8465035932, 9603167257, 9010895239 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# యంగ్ ఇండియా పాఠశాల పనులు వేగవంతం చేయాలి ..

## - పనుల్లో జాప్యం వద్దు...నిర్ణీత గడువులోనే పూర్తి చేయాలి...

## - 2027 ఏప్రిల్ నాటికి నిర్మాణం పూర్తి చేసి అప్పగించాలి..

## - జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్









**నల్గొండ అక్టోబర్ 8,(ప్రజా జ్యోతి):**

నల్గొండ నియోజకవర్గానికి సంబంధించి నల్గొండ పట్టణం సమీపంలోని ఎస్ఎల్‌బీసీ వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒప్పందం ప్రకారం 2027 ఏప్రిల్‌లో పనులను పూర్తి చేసి అప్పగించాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు. అందువల్ల అన్ని రకాల పనులను వేగవంతం చేయాలని, ప్రస్తుతం జరుగుతున్న పనుల వేగాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు.నిర్మాణ పనుల నాణ్యతను, జరుగుతున్న పనుల పురోగతిని కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈడబ్ల్యూఐడీసీ డిప్యూటీ ఇంజనీర్ శివకుమార్, ఏఈఈ కిరణ్ కుమార్, ప్రాజెక్ట్ మేనేజర్ మురళీధర్ రెడ్డితో మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి అప్పగించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. సైట్ ఇంజనీర్లు అఖిల్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

